'నామినేషన్ల'కు మూడంచెల బందోబస్తు

- ఎస్పీ డాక్టర్ బాలస్వామి

బాలస్వామి, ఎస్పీ

మెదక్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మూడంచెలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ బి.బాలస్వామి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలకు గురువారం నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మ్డ్, సివిల్ ఫోర్స్‌తో మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా శాఖాపరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రిటర్నింగ్ అధికారి చాంబర్ నుంచి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

'బీఆర్ఎస్ పార్టీతోనే మేమంతా'

యాదాగౌడ్

చిలిపిచెడ్, ఏప్రిల్ 17: బీఆర్ఎస్ పార్టీ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితోనే మే మంతా ఉంటామని అజ్జమర్రి మాజీ ఉప సర్పంచ్ యాదాగౌడ్ అన్నారు. మాజీ సర్పంచ్ పరాశురాంరెడ్డి పార్టీ మారినంత మాత్రాన గ్రామంలో బీఆర్ఎస్‌కు నష్టమేమీ లేదన్నారు. కేసీఆర్‌తోనే మంజీరా నదిలో చెక్‌డ్యాం పూర్తి చేసుకుని, నేడు రెండు పంటలు పండిచుకుంటున్నామన్నారు. కొందరు పదవులు అనుభవించి ఎన్నికల ముందు పార్టీ వీడినంత మాత్రాన బీఆర్ఎస్‌కు నష్టమేదీ లేదన్నారు. అజ్జమర్రి గ్రామం నుంచి మంచి మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఎంపీగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలుపిస్తామన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

రోగులు, సిబ్బందికి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

రామాయంపేట, ఏప్రిల్ 17: పట్టణంలోని సంజీవని ప్రైవేటు దవాఖానలో అగ్నిప్రమాదాలపై అగ్ని మాపక సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆందోళన చెందవద్దని, ఎలా అరికట్టాలో చేసి చూపెట్టారు. గ్యాస్‌లీకై మంటలు చెలరేగినప్పుడు దవాఖానలో ఉన్న ఫైర్ సిలిండర్‌తో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. కార్యక్రమంలో స్వామిరెడ్డి, చంద్రాగౌడ్, నవీన్, లింగం పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

వెంకటయ్య(ఫైల్)

నిజాంపేట, ఏప్రిల్17: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతిచెందిన ఘటన నిజాంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నస్కల్‌లో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్కల్‌కు చెందిన వెంకటయ్య (48) గ్రామ శివారులోని వాగులో చేపలు ప ట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమం లో వెంకటయ్య వాగులోని లోతైన గుంతలోకి కాలు జారి పడడంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

రెడ్డిపల్లి పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

క్రీడా సామగ్రిని అందిస్తున్న జీఎంఆర్

చేగుంట, ఏప్రిల్17: మండలంలోని రెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌కు జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, ప్రశాంత్ రూ.5వేల విలువ చేసే క్రీడా సామగ్రిని హెచ్ఎం గంగబాయికి బుధవారం అందజేశారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేట, ఏప్రిల్ 17: రామాయంపేటకు చెందిన ఆర్యవైశ్యుడు తోట వెంకటేశం(72) అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను పురపాలిక చైర్మన్ పల్లె జితేదర్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకుపోవద్దు

చండూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

చిలిపిచెడ్, ఏప్రిల్ 17: వాహనదారులు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకుపోవద్దని ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. బుధవారం మండలంలోని చండూర్ చౌరస్తా వద్ద వాహనాలను ఎస్సై తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఆయనతో ఏఎస్సైలు మిస్బోద్దీన్, సుధారాణి, సిబ్బంది దుర్గాప్రసాద్, సత్యం ఉన్నారు.

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రామాయంపేట, ఏప్రిల్ 17: విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడే సమాజంలో పేరు ప్రతిష్టలు దక్కుతాయని సరస్వతీ శిశుమందిర్ విద్యాపీఠం ప్రధానాచార్యుడు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవంతోపాటు శ్రీరామనవమి సందర్భంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీనా, సంగమేశ్వర్, ఏలూరి పండరీనాథ్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో తలంబ్రాలు సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపల్‌లో చిందులేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు దంపతులు

రామాయంపేట: కల్యాణంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు

వైభవంగా రాములోరి లగ్గం

- వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం
- రామాయంపేటలో సీతారాముల కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు
- మెదక్‌లోని కోదండ రాముడికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోహిత్‌రావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు
- కల్యాణానికి హాజరైన అశేష భక్తజనం
- పెద్దశంకరంపేటలో హాజరైన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కోడలు రచనా పాటిల్

శ్రీ రామనవమి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాయంపేటలోని సీతారాముల కల్యాణోత్సవానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. మెదక్‌లోని కొదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పట్టు వస్త్రాలు సమర్పించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. సీతారాముల కల్యాణోత్సవం, హోమం, పూజలు భక్తివ్రద్ధలతో నిర్వహించారు. చేగుంటలో బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. తూప్రాన్, కూచారం, కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం వద్ద సీతారాముల కల్యాణోత్సవానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఎలక్షన్‌రెడ్డి హాజరయ్యారు. నర్సాపూర్ మండలంలోని సీతారాంపూర్, చిలిపిచెడ్ మండలంలోని రాందాస్‌గూడలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. పెద్దశంకరంపేటలో రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల కోడలు రచనాపటిల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, ఏప్రిల్ 17


పెద్దశంకరంపేట: రామాలయంలో హాజరైన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ బీబీ పాటిల్ కోడలు రచనాపాటిల్

నర్సాపూర్: సీతారాంపూర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


మనోహరాబాద్: రాములోరి కల్యాణంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఎలక్షన్‌రెడ్డి తదితరులు.

చిలిపిచెడ్: రాందాస్‌గూడలోని ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నిజాంపేట: ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న నిర్వాహకులు

వెల్దుర్తి: ఉప్పులింగాపూర్ రామాలయంలో సీతారాముల కల్యాణం

రామాయంపేటలో సీతారాముల కల్యాణానికి హాజరైన అశేష భక్తజనం


చిన్నశంకరంపేట: అంబాజిపేటలో సీతారాముల కల్యాణంలో భక్తులు

చేగుంట మండలం కర్నాల్‌పల్లి శ్రీభక్తంజనేయ హనుమాన్ దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా హోమం నిర్వహిస్తున్న భక్తులు

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఈ నెల 25 వరకు స్వీకరణ, 26న స్క్రూట్నీ
- 29వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు అవకాశం
- మెదక్ పార్లమెంట్ పరిధిలో 18,19,397 మంది ఓటర్లు
- మొత్తం 2124 పోలింగ్ స్టేషన్లు
- మే 13న పోలింగ్.. జూన్ 4న ఓట్ల లెక్కింపు

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్‌కుమార్ రాజ్‌వాన్షి

మెదక్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల కానున్నది. ఈ రోజు నుంచి ఎంపీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్‌చెరు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో 18,19,397 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,97,788 మంది, మహిళలు 9,21,400 మంది ఓటర్లు ఉన్నారు. 209 మంది ఇతరులు ఉన్నారు. ఏడు నియోజకవర్గాల్లో 2124 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

మెదక్ కలెక్టరేట్‌లోని ఆర్‌వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ

మెదక్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎంపీ అభ్యర్థులు నామినేషన్లను మెదక్ కలెక్టరేట్‌లోని ఆర్‌వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ స్వీకరిస్తారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. కార్యాలయంలో నామినేషన్ ఫెసిలిటేషన్ సెంటర్, నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్లు, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లు, కంట్రోల్ రూంలు, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటుచేశారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థి వెంట నలుగురికి అనుమతి ఉంటుంది. ఈ నెల 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 26న స్క్రూట్నీ, 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పిస్తారు. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

పటిష్ట బందోబస్తు...

ఎన్నికల్లో ఓటర్లను డబ్బులు, మద్యం, ఇతర కానుకలతో ప్రలోభపెట్టేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అన్ని ఏర్పాట్లుచేశారు. ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లాలో వీడియో నిఘా బృందాలు, వీడియో వ్యూయింగ్ టీమ్‌లు, అకౌంటింగ్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వెలియన్స్‌లో ఖర్చుల పర్యవేక్షణ బృందాలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రలోభపెట్టే వస్తువులు సరఫరా కాకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు.

మెదక్‌కు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సునీల్‌కుమార్ రాజ్ వాన్షి (IRS) బుధవారం జిల్లాకు చేరుకున్నారు. ఆయనకు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ కార్యాలయ వసతి సముదాయం సూట్ నం2లో స్వాగతం పలికారు. ఆయన నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలిస్తారు. ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో ఉంటారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీవో రమాదేవి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

★Wanted Field Verification, Collection Executives (piece work)office 632, Chandralok, Paradise secunderabad 7013168227, WA 7893601146
NT-328325

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915
NT-115

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిదే గెలుపు

మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట, ఏప్రిల్ 17: మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రెండు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తాడని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం రామాయంపేట క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా విమర్శలు మాని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. అనంతరం ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కొడుకు భరద్వాజ్‌రెడ్డి, కోడలు స్నేహారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్లు బాదె చంద్రం, అందె కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు చింతల ఏసుపాల్, మర్కు దత్తు, భూమ మల్లేశం, అల్లాడి నారాయణ, రాజు యాదవ్, చిలుక ఎల్లయ్య, గొల్ల రాములు, వేణుగోపాలచారి తదితరులు ఉన్నారు.

వెల్దుర్తిలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వెల్దుర్తి, ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామాల్లో కేంద్రబలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తూప్రాన్ సీఐ కృష్ణ అన్నారు. బుధవారం వెల్దుర్తిలో ఎస్సై నవత, శివ్వంపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి, కేంద్రబలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన రోడ్డు, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

బీజేపీలో చేరికలు

అల్లాదుర్గం, ఏప్రిల్ 17: ముస్లాపూర్ గ్రామానికి చెందిన 30 యువకులు బుధవారం బీజేపీలో చేరారు. బీజేపీ నాయకులు వచనా పాటిల్, బ్రహ్మం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరప్రసాద్, సత్యం, శంకర్, సందీప్, మల్లేశం, శంకరప్ప, నాగయ్య, నవీన్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657